క్లుప్తంగా

మీ సేవా కేంద్రం ప్రారంభం



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని చిట్కుల్ గ్రామంలో శుక్రవారం మీ సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ గోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ విశ్వంభర హాజరయ్యారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుధాకర్, కేంద్రం నిర్వాహకుడు నాగరాజు పాల్గొన్నారు.

బహుమతులు అందజేత



బహుమతులు అందిస్తున్న నిర్వాహకులు

కొల్చారం(నర్సాపూర్): దసరా ఉత్సవాల్లో భాగంగా కోనాపూర్, పైతర గ్రామాల్లో నాలుగు రోజుల నుంచి గ్రామస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించారు. శుక్రవారం ఫైనల్ పోటీలను నిర్వహించి విజేతలకు బాహుమతులను అందజేశారు. కార్యక్రంలో కోనాపూర్ సర్పంచ్ రమేశ్, బీఆర్‌ఎస్ మండల యువజన అధ్యక్షుడు సంతోష్ రావు, రవితేజ రెడ్డి, భాను ప్రకాశ్‌రెడ్డి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం వాయిదా

చిన్నశంకరంపేట(మెదక్): మండల పరిషత్ సర్వసభ్య సమావేశం కోరం లేకపోవడంతో వాయిదా పడింది. శుక్రవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. కానీ సమావేశానికి ధరిపల్లి ఎంపీటీసీ రాణిఅంజాగౌడ్, సూరారం ఎంపీటీసీ చిలుక అనురాధ మాత్రమే హాజరయ్యారు. అరగంట పాటు వేచి చూసిన ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్ సభ్యుల హాజరుశాతం తక్కువగా ఉండడంతో సమావేశం వాయిదా వేస్తున్నట్లు తెలిపారు.

గెలుపు, ఓటములు సహజం



చెస్ పోటీలు ప్రారంభిస్తున్న రమేశ్‌గౌడ్

వెల్దుర్తి(తూప్రాన్): గెలుపు ఓటములు ఆటల పోటీల్లో సహజమని రమేశ్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తిలో మాజీ ఎంపీపీ శంకర్‌గౌడ్ స్మారకార్థం ఆయన కుమారుడు రమేశ్‌గౌడ్ చదరంగం పోటీలను నిర్వహించారు. 28 మంది ఈ పోటీల్లో పాల్గొనగా ప్రథమ బహుమతి చక్రు, ద్వితీయ బహుమతి శ్రీనివాస్, గెలుపొందారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం యాదగిరి, మాజీ జెడ్పీటీసీ ఆంజనేయులు, డాక్టర్ వెంకటయ్య, శివగౌడ్, రామాగౌడ్ పాల్గొన్నారు.

అక్రమ మద్యం పట్టివేత

చిలప్‌చెడ్(నర్సాపూర్): బెల్ట్ దుకాణంలో అక్రమంగా అమ్ముతున్న మద్యాన్ని పట్టుకున్నామని ఎస్‌ఐ షేక్‌మహబూబ్ అన్నారు. మండలంలోని అజ్జమర్రి గ్రామంలో శుక్రవారం బెల్ట్ దుకాణంపై పోలీసులు దాడి చేసి అక్రమంగా విక్రయిస్తున్న మద్యాన్ని పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన నీరుడి హన్మంతు అక్రమంగా బెల్ట్ దుకాణం నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో అతని దుకాణంపై దాడి చేసి రూ. 6.6 వేల విలువ చేసే మద్యాన్ని పట్టుకొని సీజ్ చేశామన్నారు. బెల్ట్ షాపు నిర్వహిస్తున్న హన్మంతుపై కేసు నమోదు చేశామన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

పాపన్నపేట(మెదక్): మండలంలోని మిన్‌పూర్ గ్రామ శివారులో శుక్రవారం సాయంత్రం పేకాట ఆడుతున్న అదే గ్రామానికి చెందిన ఆరుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.16,246 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ మహిపాల్ రెడ్డి తెలిపారు.

ఫుట్‌బాల్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం

మెదక్ మున్సిపాలిటీ: ఫుట్‌బాల్ ప్రీమియర్ లీగ్ – 2 పోటీలు శుక్రవారం మెదక్ వెస్లీ మైదానంలో ఫుట్‌బాల్ క్లబ్ ఆధ్వర్యంలో మ్యాచ్‌లను ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి కుమారుడు పునీత్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జయరాజ్, ఫుట్‌బాల్ క్రీడాకారులు గోపాల్‌గౌడ్, రాంచందర్, బాలకృష్ణ, భాణి, రాజగోపాల్, రూపేందర్, శ్రీనివాస్, నర్సింలుతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఒక్కేసి పువ్వేసి చందమామ



బతుకమ్మతో చిన్నారి

జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలను ఉత్సాహంగా జరుపుకొన్నారు. శుక్రవారం మహిళలు, యువతులు ఒక్కేసి పువ్వేసి చందమామ.. ఒక్క జామునాయే చంద మామ.. ఏమేమి పువ్వప్పుడే గౌరమ్మా.. ఏమేమి కాయప్పుడే గౌరమ్మా.. అంటూ పాటలు పాడుతూ.. బతుకమ్మ ఆడారు. అనంతరం బతుకమ్మలను చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు.



టేక్మాల్(మెదక్): బొద్మట్‌పల్లిలో కోలాటం ఆడుతున్న చిన్నారులు



చేగుంటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కొల్చారం(నర్సాపూర్): రంగంపేట పీహెచ్‌సీలో..



బొద్మట్‌పల్లిలో ..



కౌడిపల్లిలో..



పెద్దశంకరంపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



పాపన్నపేటలో..

అలుగు లీకేజీకి మరమ్మతులు

సాక్షి ఎఫెక్ట్..

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లి పెద్దచెరువు అలుగు లీకేజీని అధికారులు పరిశీలించి మరమ్మతులు చేయించారు. శుక్రవారం సాక్షి దినపత్రికలో వృథాగా సాగు నీరు శీర్షికన కథనం ప్రచురితమైంది. దీంతో ఐబీ అధికారులు స్పందించి.. మరమ్మతులు చేశారు. స్థానిక ఐబీ డిప్యూటీఈఈ జగన్నాథం ఎన్నికల విధుల్లో ఉండటంతో శుక్రవారం మెదక్ ఐబీ ఈఈ శ్రీనివాసరావు కౌడిపల్లి పెద్ద చెరువు అలుగును పరిశీలించారు. సిబ్బందితో అలుగు వద్ద లీకేజీ కాకుండా మరమ్మతులు చేశారు.



కౌడిపల్లి పెద్ద చెరువు అలుగుకు మరమ్మతు చేస్తున్న సిబ్బంది

ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలి

రేగోడ్(మెదక్): మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ గెలుపు కోసం ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఎస్.దిగంబర్‌రావు కోరారు. మండల కేంద్రం రేగోడ్‌లో శుక్రవారం కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎన్నికల్లో ఎలా పని చేయాలనే అంశంపై దిశానిర్దేశం చేశారు. అనంతరం ఆరు గ్యారంటీ పథకాల వాల్ పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పారు. బీఆర్‌ఎస్‌వి ఉత్త హామీలని, ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన బీఆర్‌ఎస్‌కు తగిన బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు మున్నూరు కిషన్, జెడ్పీటీసీ యాదగిరి, మాజీ జెడ్పీటీసీ రాజేందర్‌పాటిల్, కోఆప్షన్ సభ్యుడు చోటుమియా, పీఏసీఎస్ మాజీ చైర్మన్ శ్యాంరావు కులకర్ణి, మాజీ సర్పంచ్ విజయభాస్కర్, పార్టీ గ్రామ అధ్యక్షుడు శంకరప్ప, నాయకులు నారాయణ, దుర్గయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న నాయకులు

కేంద్రమంత్రికి జ్ఞాపిక అందజేత

చేగుంట(తూప్రాన్): దుబ్బాక మహిళా సదస్సుకు హాజరైన కేంద్ర మంత్రి స్మృతిఇరానీకి చేగుంట మండల నాయకుల తరఫున జ్ఞాపికను అందించినట్లు మండలాధ్యక్షుడు భూపాల్ తెలిపారు. శుక్రవారం దుబ్బాకలో మహిళా సదస్సు నిర్వహించగా ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి స్మృతిఇరానీ హాజరయ్యారు. చేగుంట బీజేపీ కార్యవర్గం తరఫున కేంద్ర మంత్రికి జ్ఞాపికను అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మహిళా మోర్చా మండల నాయకులు జ్యోతి, లావణ్య, రమ్య, మాజీ ఎంపీపీ పాండు నియోజకవర్గ కో కన్వీనర్ గోవింద్, వెంగళ్‌రావు పాల్గొన్నారు.



స్మృతిఇరానీకి జ్ఞాపికను అందిస్తున్న చేగుంట మండల నాయకులు

బగలాముఖి ఆలయంలో పూజలు



కిరీటం అందిస్తున్న భక్తులు

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో కొలువైన బగలాముఖీ ఆలయంలో శుక్రవారం వేద పండితుడు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ భూదాత పబ్బ రమేశ్‌గుప్తా, హైకోర్టు న్యాయవాది శివకుమార్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రేపు లక్ష హరిద్రార్చన

కొలువైన బగలాముఖీ శక్తిపీఠంలో ఆదివారం లక్ష హరిద్రార్చన నిర్వహించనున్నారు. అందుకు సంబంధించి నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే భక్తులకు పూర్తి సదుపాయలు కల్పిస్తున్నట్లు జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

అల్లాదుర్గం(మెదక్): ఐదేళ్ల తర్వాత అల్లాదుర్గం మాజీ జెడ్పీటీసీ మమత శుక్రవారం మంత్రి హరీశ్ రావు సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మమత, ఆమె భర్త బ్రహ్మంకు బీఆర్‌ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి హరీశ్‌రావు

సర్పంచ్, కార్యదర్శిపై ఫిర్యాదుకు తీర్మానం

చేగుంట(తూప్రాన్): మండలంలోని పొలంపల్లి సర్పంచ్ నిర్మలసత్యంతో పాటు పంచాయతీ కార్యదర్శి సురేశ్‌పై జిల్లా ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయాలని గ్రామస్తులు తీర్మానించారు. శుక్రవారం గ్రామ చావిడి వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గృహలక్ష్మి అవకతవకలతో పాటు, గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం, నాణ్యత లేని పనులపై జిల్లా పంచాయతీ అధికారితో పాటు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అనుమతులు లేని కల్లు దుకాణాలపై కేసు

శివ్వంపేట(నర్సాపూర్): ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న కల్లు దుకాణాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రవికాంత్ రావు తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు శుక్రవారం తనిఖీ చేపట్టగా.. ఉసిరికపల్లి చౌరస్తా వద్ద మూత పడిన చక్కెర ఫ్యాక్టరీ వద్ద, చండీ గ్రామ శివారులోని చామన్ చెరువు వద్ద, అనుమతులు లేకుండా కల్లు విక్రయిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా దుకాణం ఏర్పాటుతో పాటు అధిక ధరలకు కల్లు విక్రయాలకు పాల్పడుతున్న సంబంధిత వ్యాపారులపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. అలాగే 252 కల్లు సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

వైభవంగా దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు



చిన్నశంకరంపేట(మెదక్): కొర్విపల్లిలో ..



అల్లాదుర్గం(మెదక్): గడిపెద్దాపూర్‌లో అమ్మవారిని దర్శించుకుంటున్న మహిళలు

జిల్లా వ్యాప్తంగా దేవీశరన్నవరాత్రులు కొనసాగుతున్నాయి. శుక్రవారం మూల నక్షత్రాన్ని పురస్కరించుకొని ఆలయాల్లో, ఆయా మండపాల్లో ఏర్పాటు చేసిన అమ్మవార్ల విగ్రహాలకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.



శివ్వంపేట(నర్సాపూర్): పిల్లుట్లలో..



కౌడిపల్లి(నర్సాపూర్): ధర్మాసాగర్‌లో ..



టేక్మాల్(మెదక్): పల్వంచలో ..



పెద్దశంకరంపేటలోని భవానీ మందిర్‌లో ..



కొల్చారం(నర్సాపూర్): వరిగుంతంలో..



హవేళఘనాపూర్(మెదక్): శమ్నాపూర్‌లో ..

సంక్షిప్త వార్తలు

◆ మున్నూరు కాపు సంఘం కార్యవర్గం

రామాయంపేట(మెదక్): పట్టణంలో మూడో బేడ మున్నూరు కాపు సంఘం సభ్యు శుక్రవారం సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీశైలం, ఉపాధ్యక్షుడిగా మెట్టు చిన్నరాజు, కార్యదర్శిగా మెట్టు రాజు, సలహాదారుడిగా లింగం, కోశాధికారిగా మన్నె గోపాల్‌ను ఎన్నుకున్నారు.

◆ కాంగ్రెస్‌లో చేరికలు

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని గవ్వలపల్లి ఎంపీటీసీ రాతుల సునీత(బీఆర్‌ఎస్) కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం రాత్రి మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీమాన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ గంగా నరేందర్ ఆమెకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆమెతో పాటు గవ్వలపల్లి, ఎస్.కొండాపూర్ గ్రామాలకు చెందిన వంద మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజిరెడ్డి, యాదవరావు పాల్గొన్నారు.

◆ రెండు బైకులు ఢీ: ముగ్గురికి స్వల్ప గాయాలు

చిలప్‌చెడ్(నర్సాపూర్): ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొన్న ఘటనలో ముగ్గురు వ్యక్తులకు స్వల్ప గాయాలైన ఘటన మండలంలోని చిట్కుల్ గ్రామ శివారులోని చాముండేశ్వరీ ఆలయ ఆవరణలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని ఫైజాబాద్ గ్రామానికి చెందిన మ్యాకల విజేందర్ జోగిపేటలో పాలు అమ్ముకొని గ్రామానికి తిరిగి వస్తున్నాడు. జోగిపేటకు చెందిన రామకృష్ణ, లక్ష్మణ్‌లు చండూర్ గ్రామం నుంచి జోగిపేటకు తిరిగి వస్తుండగా, చాముండేశ్వరీ ఆవరణలో రెండు బైకులు ఢీకొన్నాయి. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గాయాలైన వ్యక్తులను 108 వాహనంలో జోగిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

◆ గుర్తు తెలియని మృతదేహం ఆచూకి లభ్యం

తూప్రాన్: పట్టణ పరిధిలోని అల్లాపూర్ గ్రామ సమీపంలోని కట్టుకాల్వలో గురువారం లభించిన మృతుడి ఆచూకీ లభించినట్లు ఎస్‌ఐ శివానందం తెలిపారు. వెల్దుర్తి మండలంలోని రమాయిపల్లి గ్రామానికి చెందిన బేడ బుడగ జంగం కులానికి చెందిన నూనె మారయ్య(75)గా గుర్తించినట్లు చెప్పారు. ఈ నెల 16న సిద్దిపేట జిల్లా వర్గల్ మండలంలోని నాచారం దేవస్థానం వద్ద భిక్షాటనకు వెళ్లి తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు వివరించారన్నారు. పోస్టుమార్టం అనంతరం మృత దేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామన్నారు.

◆ చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి

హవేళిఘనాపూర్(మెదక్): గుర్తు తెలియని వృద్ధురాలు చికిత్స పొందుతూ మృతి చెందింది. మండలంలోని పాతూరు గ్రామంలో బస్టాండ్‌లో అనారోగ్యంతో బాధపడుతున్న గుర్తు తెలియని వృద్ధురాలిని గ్రామస్తులు గుర్తించి ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు మెదక్‌రూరల్ ఎస్‌ఐ అమర్ తెలిపారు. ఆమె అడ్రస్, వివరాలు లేవని, ఎవరైనా గుర్తిస్తే మెదక్‌రూరల్ పోలీసులు ఫోన్ నంబర్ 87126 57917కు సమాచారం అందించాలన్నారు. ప్రస్తుతం ఆమె మృతదేహాన్ని మెదక్ ఆస్పత్రి మార్చురీలో ఉంచినట్లు చెప్పారు.

◆ బీఆర్‌ఎస్‌కు రాజీనామా

చేగుంట(తూప్రాన్): బీఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు పోతాన్‌పల్లి ఎంపీటీసీ హోలియా నాయక్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఎన్నికల ప్రక్రియ మొదలైనప్పటి నుంచి ఎంపీటీసీలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పార్టీలోని కొందరు నాయకుల మాటలు విని ఎంపీ ప్రభాకర్‌రెడ్డి తనను అవమానించేలా మాట్లాడారని తెలిపారు. పార్టీ నాయకులు అనుసరిస్తున్న విధానాలు నచ్చకపోవడంతో పార్టీని వీడుతున్నట్లు చెప్పారు.

◆ కాంగ్రెస్‌ను గెలిపిస్తే అందరికీ సమన్యాయం

హవేళిఘనాపూర్(మెదక్): కాంగ్రెస్‌ను గెలిపిస్తే అందరికీ సమన్యాయం చేస్తానని ఎంఎస్‌ఎస్‌ఓ చైర్మన్ మైనంపల్లి రోహిత్ అన్నారు. శుక్రవారం మండలంలోని గంగాపూర్, శమ్నాపూర్, కొచ్చెరుతండా, ఔరంగాబాద్ తండా, స్కూల్ తండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మెదక్ నుంచి సిద్దిపేట దొర అన్ని ప్రభుత్వ కార్యాలయాలను తరలించుకుపోయారని, చివరకు పోచారంలో ఉన్న జింకలను సైతం తరలించుకుపోయారని ఆరోపించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు జీవన్‌రావు, మహేందర్‌రెడ్డి, కిషన్‌గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.